Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143


WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774


Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 225 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :225 | మంగళవారం 12 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4


## స్పష్టమైన ఓటర్ల జాబితాను డిమాండ్ చేస్తున్నా


- కర్ణాటకలో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజక వర్గంలో సర్వే నిర్వహించగా.. దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలాయి
- ఈ నిజం దేశం ముందున్నా .. ఎన్నికల సంఘం మాత్రం దీనిపై మౌనం వహించడం ఆశ్చర్యంగా ఉంది
- 'ఒక మనిషి , ఒక ఓటు' కోసం ఈ పోరాటం చేస్తున్నాం
- స్పష్టమైన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ





## ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్.. ఎవరీ అదాసో కపేసా?

- ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలైంది
- ఉత్తరాఖండ్ పిథోడ్‌గఢ్‌లోని 55వ బెటాలియన్‌లో సేవలందించేవారు
- కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీ బృందంలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం




## రియల్ డీలా!

- భారీగా తగ్గిన ఆస్తుల రిజిస్ట్రేషన్లు
- అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తోడు పెరిగిన భూముల ధరలు..
- హైడ్రా కూల్చి వేతలతో ఆస్తుల క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావం చూపాయి
- రెండేళ్లతో పోలిస్తే ప్రస్తుతం ఆస్తుల రిజిస్ట్రే షన్ల సంఖ్య భారీగా తగ్గింది.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, రంగారెడ్డి**

రియల్ భూం రంగారెడ్డి జిల్లాలో పడిపోయింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తోడు పెరిగిన భూముల ధరలు.. హైడ్రా కూల్చి వేతలతో ఆస్తుల క్రయవిక్రయాలపై తీవ్ర ప్రభావం చూపాయి. రెండేళ్లతో పోలిస్తే ప్రస్తుతం ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య భారీగా తగ్గింది. 2023 జనవరి నుంచి జూలై వరకు జిల్లావ్యాప్తంగా 1,47,091 ఆస్తులకు రిజిస్ట్రేషన్లు కాగా వీటి ద్వారా - మిగతా3లో

## సరుకు రవాణా మార్గాలకు

# కేరాఫ్ ఏపీ

- కార్గో హ్యాండ్లింగ్ కోసం లాజిస్టిక్స్ కార్పోరేషన్
- ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివద్ధి చేయాలి. దీనివల్ల - మిగతా3లో



## పిల్లికి ఇంటి ధృవీకరణ పత్రం?

- నవ్వులు పూయిస్తున్న దరఖాస్తు!
- రోహ్తాస్ జిల్లాలో 'క్యాట్ కుమార్' అనే పేరుతో ఒక పిల్లికి నివాస ధృవీకరణ పత్రం సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేయడం సంచలనం
- ధరఖాస్తులో పిల్లి ఫోటో, ఇమెయిల్, ఫోన్ నంబర్ వివరాలు సైతం వెల్లడి
- త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివాదం నెలకొన్నది



## 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు

- ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లు
- ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 25 ప్రకారం కొత్త భద్రతా ఫీచర్లు, కొత్త డిజైన్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు

## ఆర్డీటీ కోసం

# కదిలిన దండు



- హోం మంత్రి అమిత్ షాని కలిసిన ఎమ్మెల్యేలు, ఎంపీలు
- కేంద్ర మంత్రి, ఏపీ ఎంపీలతో కలిసి అమిత్ షాకి విజ్ఞప్తి
- ఆర్డీటీకి విదేశీ విరాళాల అంశంపై చర్చ
- జిల్లాకు ఆర్డీటి అందిస్తున్న సేవల గురించి అమిత్ షాకు వివరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నేతలు
- సానుకూలంగా స్పందించిన హోం మంత్రి అమిత్ షా

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అనంతపురం**

ఆర్డీటీ సంస్థకు ఏఫ్.సి.ఆర్.ఏ నూతన రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కోసం అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక చొరవ చూపి ఢిల్లీకి చేరుకున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు ఐకమత్యంగా ఆర్డిటి కోసం కదిలారు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారు. గత కొన్ని నెలలుగా ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోవడంతో ఆ సంస్థ అందించే సేవా కార్యక్రమాలపై ప్రభావం - మిగతా3లో



## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది
- రాష్ట్ర ఆదాయం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగిస్తోంది
- కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గింది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**


తెలంగాణ అభివృద్ధిలో తీవ్రమైన క్షీణత కనిపిస్తోంది. ఇదంతా చూడాల్సి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు అని తాజా కాగ్ నివేదిక అందుకు అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యం, చేతికానితనం కారణంగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి త్రైమాసికంలో తెలంగాణ ఆదాయం బాగా తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడైందన్నారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 6 గ్యారంటీలను ఇచ్చింది. కానీ అదే హామీలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆర్థిక రంగానికి హామీలే తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. తెలంగాణ ప్రభుత్వ ఆదాయం తగ్గుముఖం పడుతోంది, మరోవైపు అప్పులు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది రాకెట్ శాస్త్రం మాత్రం కాదు. అందరికి అర్థమయ్యే లెక్కలు, వివరాలే. కాంగ్రెస్ నేతల అనుభవ లేమి, పాలనా వైఫల్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనం అవుతోంది..కాంగ్రెస్ ప్రభుత్వం ?2,738 కోట్లు మిగులు - మిగతా3లో

## భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

- తెలంగాణకు అలర్ట్.. 17 జిల్లాల్లో 13 నుంచి భారీ వానలు
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ నెల 13వ తేదీ నుంచి 16 వరకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం



# వాయులింగేశ్వరుని సేవలో కేరళ డీజీపీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 11:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని సోమవారం కేరళ డీజీపీ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. స్థానిక టీడీపీ నేతలు రంగినేని చెంచయ్యనాయుడు, లక్కమనేని మధు, ఆలయ అధికారులు ఈయనకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, టీడీపీ యువనేత సాలాపాక్షి నవీన్, పవన్, వంశీ, సోము, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ నందు వ్యక్తి ఆత్మహత్య

**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు11:**



గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సాయి నగర్ నందు జనని మెస్ పేరుతో హొటల్ నడుపుతున్న శ్యామ్ కుమార్, అనే వ్యక్తి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు అందిన సమాచారం. మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న గంగవరం పోలీసులు బాడీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పలమనేర్ ఏరియా ఆసుపత్రికి తరలించామని తెలిపారు. శ్యామ్ కుమార్ మృతికి గల కారణాలు పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని

# వాల్మీకులకు కేటాయించాలి

## వాల్మీకి మహాసేన డిమాండ్




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు11:**
బోయకొండ దేవస్థానం చైర్మన్ పదవి వాల్మీకులకు కేటాయించాలని వాల్మీకి మహాసేన వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు అమ్మవారికి వినతి పత్రం సమర్పించారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖపుణ్యక్షేత్రమైన బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాక వాల్మీకి మహాసేన 2012 సంవత్సరం నుండి ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిరవధిక సమ్మెలు కలెక్టరేట్ ముట్టడి,కార్యక్రమాలు చేశారు.అతితక్కు వ కాలంలోనే ఎన్నో ఉద్యమాలు వాల్మీకుల చేశారు. వాల్మీకి మహాసేన న్యాయమైన కోరిక ప్రభుత్వపాలకులు అధికారులను డిమాండ్ చేస్తుంది.వాళ్ల స్వార్థం కోసం వాల్మీకులకు బోయకొండ చైర్మన్ పదవిని ఇస్తాం అంటున్నారే తప్ప ఇచ్చిన దాఖలాలులేవు పదవికావాలంటే అధికారం కావాలంటే ఆర్థికంగా డబ్బు ఉండే వాళ్లకు పదవి ఇస్తున్నారే తప్ప మా వాల్మీకులకు న్యాయం చేయలేదు, ప్రస్తుత ప్రభుత్వం కూటమి పార్టీలకు సేవ చేసే ఎంతోమందివాల్మీకులు పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటికీ 90 శాతం పార్టీలోనే కొనసాగుతున్నారు. ఇలా మామా వాల్మీకులు ప్రతి పార్టీకి బలోపేతానికి ఉపయోగపడుతూనే ఉన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మావాల్మీకులకు న్యాయంచేకూర లేదు. బోయల ఆరాధ్య దైవమైన బోయ కొండ చైర్మన్ పదవినివాల్మీకి బోయ తలారి కులాల వారికి ఇవ్వాలని వాల్మీకి మహాసేన డిమాండ్ వాల్మీకుల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. బోయకొండ చైర్మన్ పదవిని వాల్మీకిబోయలకే ఇస్తారని వాల్మీకి మహాసేన ఆశిస్తుంది. అలా చేయని యెడల పల్లెగ్రామాల నుండి పట్టణాలు జిల్లాలు కలుపుకొని ప్రతి వాల్మీకి బిడ్డ తెగించి ఉద్యమాలు, ధర్నాలు, చేసి అయి నా సరే చైర్మన్ పదవిని దక్కించుకుంటా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అన్నమయ్య జిల్లా డాక్టర్ దేవరెంటి సుధాకర్, వాల్మీకి మహాసేన నాయకులు చంగల్ రాయుడు, మిద్దింటి రవి కిషోర్, బొంత శ్రీనివాసులు, బొంత గోపాల్, చిప్పిలి చినరాయుడు, లింగ చలపతి, నాని, సుదర్శన్, అంజి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి విడుదల కావాలని 1116 కొబ్బరికాయలు కొట్టిన వైకాపా




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 11:**
రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మఆలయం వద్ద ఆపార్టీ నాయకులు 1116 కొబ్బరికాయలు కొట్టి అమ్మ వారిని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అన్యాయంగా జైలు పాలు చేశారని ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై ఇలాంటి చర్యలు చేపట్టడం, కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. అనంతరం బోయకొండ గంగమ్మకు విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోయకొండ మాజీ చైర్మన్ మిద్దిన్టి శంకర్, నారాయణ, సుబ్రహ్మణ్యం రాజు, పాల ఏకీరుల రాష్ట్ర మాజీ సభ్యుడు లడ్డు రమణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ షంషేర్ ఓబులేసు, ఓబుల్ రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యం లో ర్యాలీ




**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు11:**
వెదురుకుప్పం మండలం అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆధ్వర్యం లో పచ్చికావలం నుండి బయలుదేరి చిత్తూరు జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు నాయకత్వంలో పి.వి.న్ మాధవ్ రాష్ట్ర అధ్యక్షులుతో కలసి జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీలో మండల నాయకులు అందరూ మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో చేసిన సేవల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కావాలని ముస్లింల ప్రార్థనలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట11:**
అన్నమయ్యజిల్లా పీలేరు తప్పుడు మద్యంకేసులో అక్రమఅరెస్టుతో జైలులో ఉన్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సత్వరం బెయిలు మంజూరై విడుదల కావాలని కోరుతూ పీలేరు నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీ నాయకులు సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ మురగముల్లా అమ్మాజాన్ జాన్ బావా జాన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డికి తప్పుడు మద్యం కేసు నుంచి విముక్తి కలగాలని, వారి కుటుంబానికి అల్లాహ్ ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్. హబీబ్ బాషా, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, కలకడ కరీముల్లా, ఎస్ అబిద్ అత్తార్ కాలేషా, కలకడ కాలేషా, షాజహాన్, ఖాదర్ బాషా, అమిన్ పీర్, సమీ, జాకీర్, ఇమ్రాన్, అలీఆన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు.

## చైర్మన్ డాక్టర్ పాణిగ్రాహి.



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు11:**
శ్రీవారి ముఖ ద్వారమైన రేణిగుంట విమానాశ్రయం వెళ్లే మార్గంలోని శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ వీరాస్వామి ఎమ్మెస్ ఎంసిహెచ్ నూతనంగా సోమ వారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన తిరుపతి రుయా ఆసుపత్రి, కర్నూల్ మెడికల్ కాలేజీలలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిం చిన అసమాన అనుభవం ఉంది. బాధ్య తలు చేపట్టిన ఆయనకు మెడికల్ కళా శాల చైర్మన్ డాక్టర్ పాణిగ్రాహి,కళాశాల డీన్ డాక్టర్ శివనాథన్, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు,జేఈవో డాక్టర్ నవీన్ కుమార్,ఆరోగ్యశ్రీ ఇన్చార్జి డాక్టర్ నరసింహ,ఏవో చైతన్య తదితరులు ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పాణిగ్రాహి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో మెడికల్ డిజిటల్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.కార్డు ఉన్న వారికి వారి కుటుంబ సభ్యులకు, దాదాపు ఉచితంగా వైద్యం చేస్తామన్నారు. తప్పని సరి పరిస్థితులలో నామమాత్రపు రుసుము తీసుకుంటామన్నారు. జర్నలిస్టుల సౌకర్యం కోసం యాప్‌ను క్రియేట్ చేస్తా మన్నారు. ఆసుపత్రిలో ముస్లిం మైనార్టీ సోదరులు నమాజు చేసుకోవడానికి ఓ గదిని కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆసు పత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ అమల్లో ఉందన్నారు. రోగుల సౌకర్యార్థం ఈసీజీ, 2డిఎకో, ఎక్సరే, సిటీ, ఎంఆర్ఐ స్కాన్ అందుబాటులో ఉన్నాయన్నారు. పంటి నుండి కంటి వరకు వైద్య సేవలు అందు బాటులో ఉంచామన్నారు. ఇతర కార్పొ రేట్ ఆసుపత్రులతో పోల్చుకుంటే శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చాలా తక్కువ ధరలకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు,వైద్య సేవలు అందించడం గర్వకారణమన్నారు. అన్ని రకాల రోగాలకు వైద్యం చేయడానికి అనుభవం కలిగిన వైద్య బృందం ఉన్నారన్నారు. రోగులకు సేవ చేయడమే ఆసుపత్రి ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

# ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గజేంద్ర రెడ్డి

**రేణిగుంట,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు 11 :**



రేణిగుంట మండలం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పాత రేణిగుంటకు చెందిన గజేంద్ర రెడ్డినీ ఎన్నుకుంటూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వెంకటాపురం గ్రామపంచాయతీలో క్రమశిక్షణతో కూడిన రాజకీయాలు చేస్తూ సుదీర్ఘకాలంగా తెలుగుదేశంపార్టీకి సేవలందించినందుకు గజేంద్ర రెడ్డికి పదవి లభించింది. గతంలో వెంకటాపురం గ్రామపంచాయతీలో ఎంపీటీసీగా మచ్చలేని నాయకుడుగా సేవలందించిన గజేంద్ర రెడ్డి తాజాగా వ్యవసాయ పరపతి సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పదవి లభించడంపై ఆయన అభిమానులు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పలువురు అభినందనలు తెలిపారు.

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143
Associate Editor: Tirumalasetty Koteswara Rao Volume: 1 Issue : 1 Date: 1
అసోసియేట్ ఎడిటర్ తిరుమలశెట్టి కోటేశ్వర రావు సంపుటి :1 సంచిక : 1

# సింగిల్ విండో చైర్మన్‌గా భాస్కర్ రెడ్డి



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు11 :**
రేణిగుంట మండలం ప్రాథమిక పరపతి సంఘం చైర్మన్‌గా పాత రేణిగుంటకు చెందిన భాస్కర్ రెడ్డిని నియమిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి ఆయన చేసిన సేవలను టిడిపి గుర్తించి సింగిల్ విండో చైర్మన్‌గా నియమించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల రిషిత రెడ్డి, బొజ్జల బృందమ్మ, ముని చంద్రా రెడ్డి, చెర్లొపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డిలకి మండల, పట్టణ నాయకులకు వెంకటాపురం గ్రామపంచాయతీ టిడిపి నాయకులకు పాత రేణిగుంట భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పలమనేరు క్రీడాకారిణి అక్షయకు

# ఎమ్మెల్యే అభినందనలు

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు11:**



పలమనేరుకు చెందిన రగ్బీ క్రీడాకారిణి అక్షయకు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. బీహార్ వేదికగా ఈ నెల 9,10 తేదీలలో జరిగిన ఏషియా రగ్బీ ఎమిరేట్స్ అండర్– 20 ఛాంపియన్‌షిప్‌లో చిత్తూరు జిల్లా పలమనేరు శ్రీనగర్ కాలనీకి చెందిన నర్రా సురేష్, శ్రీదేవిల కుమార్తె అక్షయ రగ్బీ క్రీడాకారిణి భారత జట్టు తరపున ఆడి కాంస్య పతకం సాధించింది. ఇది ఎంతో గర్వించదగ్గ విషయమ ని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఛాంపియన్‌షిప్‌లో ఆమె కనబరిచిన ప్రదర్శన క్రీడల పట్ల ఆమెకు ఉన్న ఆసక్తిని కనబరుస్తున్నదన్నారు. పట్టుదల, కఠోర శిక్షణ, ప్రతిభకు నిదర్శనంగా నిలిచిన అక్షయ నేటి యువతరానికి ఆదర్శమని భవిష్యత్తులో మరింత అత్యుత్తమంగా రాణించి ఈ ప్రాంతానికి పేరును తీసుకురావాలని కోరుతూ ఆమెకు ప్రత్యేక అభినందనలను తెలియ జేస్తున్నానన్నారు. అదేవిధంగా అక్షయను ప్రోత్సహించి ఆమె ఎదుగుదలకు కృషి చేసిన వారి తల్లిదండ్రులకు సైతం ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## శ్రీ చాముండేశ్వరి దేవి టెంపుల్

# సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం .

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు11:**




పలమనేరు రూరల్ మండలం ఎగువ కూర్మాయిగ్రామానికి చెందిన శ్రీ చాముండేశ్వరి దేవి టెంపుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో అన్నదానకార్యక్రమం నిర్వహించినట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ రెడ్డి ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాముం డేశ్వరి దేవి టెంపుల్ సేవ ట్రస్ట్ ఏర్పాటుచేసి మూడు సంవత్సరములు గడుస్తున్న సందర్భంగా అనాథలకు,పేదలకు అన్న దాన కార్యక్రమం చేయాలనే సంకల్పముతో మొగిలిశివాలయం అన్నదానసత్రంలో సుమారు 500 మందికి అన్నదాన కార్య క్రమం చేపట్టామని తెలిపారు. ఇప్పటికే తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్య క్రమాలు,అన్నదాన కార్యక్రమాలు, అనాథ లకు, నిరుపేదలకు, పేదలకు వస్త్ర దాన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గ్రామీణ పేద ప్రజలకు పలు ప్రజా సమస్యలపై పనిచేసి పరిష్కరించడం జరిగిందన్నారు. అనేకమందికి చట్టాలు, హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించామని పేర్కొ న్నారు. తమ ట్రస్టుతరపున భవిష్యత్తులో పట్టణ, గ్రామీణ ప్రజలకుహెల్త్క్యాంపులుతోపాటు, మహిళలకు, చేతి వృత్తులు చేపట్టబోతు న్నామని వివరించారు.అదేవిధంగా ప్రజా శ్రేయస్సు కోసం దేవాలయాల అభివృద్ధికి తమ శ్రీ చాముండేశ్వరి దేవి ట్రస్టు అంకిత బావంతో పనిచేస్తుం దని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలకార్మికులు, బాల్య వివాహాలు, నివారణ కోసం ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో దాతల సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు రాజ్యలక్ష్మి, సురేష్, నాగరాజు రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ నివాళులర్పించిన టిడిపి నేతలు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట11:**



వెదురుకుప్పం మండలం తెల్లగుండ్లపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మునికృష్ణ మరియు ప్రతాప్ సోదరుల తల్లి లక్ష్మమ్మ సోమవారం రోజు స్వర్గస్తులయ్యారు. ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్‌చంద్, వాణిజ్యవిబాగ అధ్యక్షులు చాణుక్య ప్రతాప్, గ్రామ కమిటీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, యువ నాయకులు సతీష్, రెడ్డి కుమార్, బూత్ కన్వీనర్ భాను, అరగొండ మురళీమోహన్ రెడ్డి, కిరణ్ మరియు భాను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీని అభివృద్ధి దిశలో నడిపించాలి : నాదెండ్ల



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు11:**
నూతనంగా ఎంపికైన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న కూటమి నాయకులు, జనసేన సభ్యులందరినీ అభినందించారు.రాష్ట్రమంతా పండుగ వాతావరణ నడుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరగడం శుభకరమని రాష్ట్రం అభివృద్ధి పయనంలో నడుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ముఖ్యంగా రైతులకు మరిం తగా సేవలు చేసేందుకు చక్కటి అవకాశంగా భావిస్తున్నానుఅన్నారు. తిరుపతిలో జరిగినదళిత యువకుడుదాడిపైనాదెండ్ల మనోహర్ స్పందించారు. ఈ దాడిని రాష్ట్ర మంతా ఖండించాలన్నారు. గతంలో లాగే అరాచకపాలన కొనసాగదంటూ హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకశ్రద వహిస్తునన్నారు. గతంలో తిరుపతిలో జరిగిన అరాచకాలపై ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

# 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఉపఎన్నిక

**కడప :** వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని పులివెందుల గ్రామీణ, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికలు అసెంబ్లీని తలపిస్తున్నాయి. అధికార టీడీపీ , వైఎస్ఆర్సీపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో హైటెన్షన్ నెలకుంది. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా.. ఆదివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారానికి తెరపడనుంది. దీంతో తెరవెనుక రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. గడచిన మూడు దశాబ్దాల్లో పులివెందుల జెడ్పీటీసీ సీటుకు ఒకసారి మాత్రమే ఎన్నికలు జరిగాయి. 1995, 2006, 2013, 2021లో ఎన్నిక ఏకగ్రీవమైంది. చివరిగా 2001లో మాత్రమే ఎన్నిక జరగడం గమనార్హం. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలతో ఏకగ్రీవాలకు తెరపడింది. ఈ స్థానం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంతగడ్డ కావడంతో ఆ పార్టీకి సవాల్‌గా మారింది.పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో ప్రలోభాలకు తెరలేచింది. ఇరు పార్టీలూ బేరసారాలకు తెరతీసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఓటుకు రూ.10 వేలు ఇవ్వడానికి సిద్ధమైనట్లు సమాచారం. పులివెందుల, ఒంటిమిట్ట సిట్టింగ్ స్థానాలు గతంలో వైఎస్ఆర్సీపీవే. అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున భద్రతను ఏర్పాటుచేసి.. నిరంతరం డేగ కళ్లతో నిఘా ఉంచారు.ముఖ్యంగా పులివెందులలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. పులివెందుల మున్సిపాల్టీలో కలిసిన గ్రామాలు మినహా మిగతా ఐదు ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉప-ఎన్నిక జరుగుతోంది. ఇక్కడ కూటమి అభ్యర్థిగా లతా రెడ్డి.. వైఎస్ఆర్సీపీ నుంచి తుమ్మల హేమంత్ రెడ్డి బరిలో ఉండగా.. 10,601 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇక, ఒంటిమిట్టలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాల పరిధిలోని 24,606 మంది ఓటేయనున్నారు. ఈ ఉప-ఎన్నికలో పలువురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారి భద్రతపై అనుమానాలు వ్యక్తం చేయడంతో పోలీసులు వారికి రక్షణ కల్పిస్తున్నారు.కాగా, అధికార పార్టీకి పోలీసులు, అధికారులు కొమ్ముకాస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. పోలింగ్ బూత్‌లను మార్చేశారని, గ్రామాల్లో ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయలేదని ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఆ పార్టీకి చెందిన నేతలు విజయవాడలో ఆందోళనకు దిగారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే, డీజీపీ కార్యాలయానికి కూడా వెళ్లి దీనిపై ఫిర్యాదు చేశారు.




**పులివెందుల ఎన్నిక బాయ్ కాట్ చేస్తారా**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈరోజు రేపట్లో పార్టీ తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముందని తెలిసింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఈ నెల 12వ తేదీన జరగనుంది. ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కడప జిల్లాలో రెండు చోట్ల ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఒకటి పులివెందుల కాగా, మరొకటి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నిక. పులివెందుల నియోజకవర్గం జగన్ సొంత నియోజకవర్గం కావడంతో అక్కడ పాగా వేయాలని టీడీపీ తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అలాగే తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ కూడా అంతే స్థాయిలో శ్రమిస్తుంది. రెండు పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉన్నారు. పులివెందుల నుంచి వైసీపీ అభ్యర్థిగా దివంగత మహేశ్వర్ రెడ్డి కుమారుడు బరిలో ఉండగా, టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి పోటీలో ఉన్నారు. ప్రచారం ఇరు పార్టీలో జోరుగా కొనసాగిస్తున్నాయి. టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ నుంచి అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా తమకు శక్తికి మించి గెలుపొందేందుకు పోరాడుతున్నారు. అయితే అధికార బలం ఉపయోగించి టీడీపీ తమపై అక్రమ కేసులు పెడుతుందని, తమ నాయకులను కొట్టి తమపైనే కేసులు పెడుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. కానీ అదే సమయంలో ఎన్నిక సజావుగా జరిగేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటుందని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండదని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే అనేక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంపై వైసీపీ అభ్యంతరం తెలుపుతుంది. మొత్తం 10 వేలకు పైగా ఉన్న ఓటర్లలో దాదాపు చాలా ఓటర్లు నాలుగు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతుంది. ఎన్నికల కమిషన్ ను కూడా కలిసింది. కేవలం రిగ్గింగ్ చేసుకోవడానికే ఇటువంటి చర్యలకు అధికార పార్టీ పాల్పడుతుందని వైసీపీ ఆరోపిస్తుంది. ఎన్నికల కమిషన్ ను కలిసినా అదే గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినా స్పందిచడం లేదని వైసీపీ నేతలు అంటున్నారు. పులివెందుల ఉప ఎన్నిక బరి నుంచి వైసీపీ తప్పుకుంటుందన్న ప్రచారం జరుగుతుంది. ఎన్నికలు జరగడానికి అంటే ఈ నెల 12వ తేదీన పోలింగ్ కావడంతో ముందుగానే ఎన్నికను బాయ్ కాట్ చేయాలన్న నిర్ణయానికి వైసీపీ నేతలు వచ్చినట్లు వైసీపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఎందుకంటే సహజంగా అధికార పార్టీ అన్ని రకాలుగా తమపై ఆధిపత్యం ప్రదర్శించే అవకాశముంటుందని, పోలీసులు, ఎన్నికల అధికారులు అధికార పార్టీకే సహకరించే అవకాశాలున్న పరిస్థితుల్లో తాము ఎన్నిక నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పేందుకు వైసీపీ నేతలు సిద్ధమవుతున్నారు. అప్పుడు ఎన్నిక జరిగినా తాము పోటీ చేయలేదని చెప్పుకోవడానికి అవకాశం దక్కుతుందన్నది వారి ఆలోచన. జగన్ పరువు కూడా నిలబడుతుందని బాయ్ కాట్ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# అమరావతిపైనే ఆశలు...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాత ఫార్ములతోనే ఈసారి కూడా ముందుకు వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో ఏ ఫార్ములాతో అయితే వెళ్లారో అదే ఫార్ములాను ఈసారి కూడా ఫాలో అవుతున్నారు. ముఖ్యంగా అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్నారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. దీనికి మూడేళ్లు గడువు పెట్టారు. అంటే 2028వ సంవత్సరం నాటికి మొదటి దశ అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేసే లక్ష్యాన్నిఅధికారులకు నిర్దేశించారు.అమరావతి రాజధాని నిర్మాణం మొదటి దశ నిర్మాణ పనులు పూర్తయితే కొంత హైప్ వస్తుందని భావిస్తున్నారు. భారీభవనాలతో పాటు అక్కడ అధికారుల నివాసాలకు సంబంధించిన పనులు కూడా పూర్తవుతాయి. ఈ నిర్మాణాలు పూర్తయితే అమరావతి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందన్న భావన అధికార పార్టీ నేతల్లో ఉంది. అయితే రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టు పొందిన సంస్థలు భవన నిర్మాణ కార్మికులకుగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని ఉపయోగించడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఇక్కడ జరుగుతున్న పనుల్లో ఏపీకి చెందిన భవన నిర్మాణ కార్మికులను వినియోగించుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది.పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ప్రస్తుతం ఎనభై శాతం పూర్తయ్యాయయని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. 2027 నాటికిపనులు పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు అందించగలిగితే చాలా వరకూ ప్రభుత్వం సక్సెస్ అయినట్లే. ముఖ్యంగా రైతులు ప్రయోజనం



పొంది కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడే అవకాశముందని అంటున్నారు. నీటి పారుదల శాఖ అధికారులతో పాటు కాంట్రాక్టు సంస్థల యాజమాన్యాలకు కూడా హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు పూర్తి చేయడమే కాకుండా రైతులకు సాగు నీరు అందించడంతో పాటుగా కొన్ని ప్రాంతాలకు తాగు నీటి సౌకర్యం కూడా కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు అధికారుల వెంట పడుతున్నారు.కానీ భారీ వర్షాలకు రెండు పనులకు ఆటంకంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతిలో ఇంకా వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ముమ్మరంగా వినియోగిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ పోటెత్తుతున్న వరద పనులకు ఆటంకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో అనుకున్న లక్ష్యానికి పోలవరం, అమరావతి పనులు పూర్తవుతాయా? లేదా? అన్న సందేహం కొంత అధికార పార్టీ నేతల్లో కనిపిస్తుంది. జమిలి ఎన్నికలు వస్తే ముందుగానే ఎన్నికలు వస్తే ఇక పనులు అసంపూర్తిగా నిలిచిపోతాయేమోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అందుకే చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఈ ఫార్ములా అనుకూలంగా పనిచేస్తుందా? లేదా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

# కేబినెట్ లోకి సోమిరెడ్డి...ప్రయత్నాలు

**నెల్లూరు :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చంద్రబాబు కేబినెట్ లోకి చేరడానికి తహతహలాడుతున్నారు. అందుకే వైసీపీకి కౌంటర్ లు ఇవ్వడంలో ముందుంటారు. ఏ విషయంలోనైనా సోమిరెడ్డి ముందుంటున్నారు. వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు చేయడంలో ప్రస్తుతం ఉన్న మంత్రుల కన్నా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంటనే స్పందిస్తూ ఆయన టీడీపీ నాయకత్వం దృష్టిలో పడాలని ప్రయత్నిస్తున్నట్లు కనపడుతుంది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలని కూడా సోమిరెడ్డి డిమాండ్ చేయడం వెనక మంత్రివర్గంలోకి ఛాన్స్ వస్తుందేమోనన్న ఆశ ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. తన ప్రత్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూడా సుదీర్ఘకాలం జైలులో ఉంచి తన సత్తా చూపారు.వరసగా ఓడిపోయినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి పదవి ఖాయం. ఎందుకంటే సింహపురిలో ఆయనే పార్టీలోకింగ్. మరొకరు పోటీ లేరు. కానీ ఈసారి చాలా రోజుల తర్వాత సర్వేపల్లి నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. బలమైన వాయిస్.. సామాజికవర్గం అంతకు మించి పార్టీలో తొలి నుంచి ఉన్న వ్యక్తిగా ఆయనను ఎవరూ కాదనలేరు. అలాంటిది ఈసారి మాత్రం ఆయనకు అనేక రూపాల్లో మంత్రి పదవులకు ఇబ్బందులు కలిగాయి. నెల్లూరు జిల్లా నుంచి నారాయణ ఎన్నిక కావడంతో ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాల్సి వచ్చింది. అదేసమయంలో పార్టీలో చేరిన ఆనం రామనారాయణరెడ్డికి కూడా మంత్రి పదవి దక్కడంతో సోమిరెడ్డిని పక్కన పెట్టారు.వైసీపీ లోకి వచ్చే నేతల లిస్ట్ బయటకు రెండున్నరేళ్ల తర్వాత... కానీ రెండున్నరేళ్ల తర్వాత అయినా చంద్రబాబు మంత్రి వర్గ విస్తరణ తప్పదని అంటున్నారు. ఎందుకంటే ఇప్పుడున్నమంత్రుల పట్ల చంద్రబాబు అసంతృప్తిగానే ఉన్నారు. అయితే వెనువెంటనే మంత్రివర్గం నుంచి తప్పిస్తే ప్రభుత్వంపై తప్పుడు సంకేతాలువెళతాయని భావించి చంద్రబాబు రెండేళ్ల తర్వాత ఖచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారని అంటున్నారు. ఎన్నికల టీంను సిద్ధం చేసుకుంటారని అంటున్నారు. తొలిదఫా యువతకు ప్రాధాన్యత ఇచ్చినా రెండో విడతలో మాత్రం సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. అందుకే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన వంతు ప్రయత్నంలో భాగంగా అందరికంటే వేగంగా స్పందిస్తున్నారంటున్నారు. మొత్తం మీద సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందన్నది చూడాల్సి ఉంది.

## సరుకు రవాణా మార్గాలకు కేరాఫ్ ఏపీ

-మొదటిపేజీ తరువాయి

కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకత అభివద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర%-%దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హొూల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి." అని చంద్రబాబు సూచించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలి. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివద్ధి పై మీద మరింత దష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది. అలాంటి పరిస్థితులు రాకూడదు." అని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ కోసం కదిలిన దండు

-మొదటిపేజీ తరువాయి

చూపుతున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు స్పందించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్ ద్వారా కేంద్ర హొూం మంత్రిత్వ శాఖకు ఈ విషయంపై విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇది ఇంకా పెండింగ్ లో ఉండటంతో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ లు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఏపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ నందు టి.డి.ఎల్.పి నేత లావు కృష్ణదేవరాయలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు బీద మస్తాన్ రావుమరియు ఏ.పీ ఎంపీలతో భేటి అయ్యారు. ముందుగా ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలకు వివరించారు. అనంతరం హొూం మంత్రి అమిత్ షాను కలిసి తెలుగుదేశం బృందం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హొూంమంత్రికి ఆర్డిటి చేస్తున్న సేవలను వివరించారు. గత 50ఏళ్లుగా తీవ్ర కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఇక్కడ ప్రజల జీవన విధానం వారు తెచ్చిన మార్పులు.. ప్రస్తుతం కొనసాగుతున్న వైద్యం, విద్యకు సంబంధించిన సేవా కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యేలు కూలంకశంగా వివరించారు. ఆర్డీటీ సేవలు ఆగిపోతే జిల్లాలో కొన్ని వేల కుటుంబాలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా.. అది పెండింగ్ లో ఉందని తెలియజేశారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డీటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూలమైన నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఆర్డీటీ అందించే సేవల గురించి అమిత్ షాకు పూర్తి స్థాయిలో వివరించామన్నారు... ఆర్డిటికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని త్వరలోనే ఆర్డిటి సమస్య పరిష్కారం అవుతుందని పరిటాల సునీత కాలువ శ్రీనివాస్ పరిటాల శ్రీరామ్ అన్నారు

## 6 గ్యారంటీలతో దిగజారిన ఆర్థిక వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

బడ్జెట్ చూపించారు. కానీ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం ముగిసే సమయానికి తెలంగాణకు ?10,583 కోట్ల ఆదాయ లోటు వచ్చింది. ఈ ప్రభుత్వం ఇప్పటికే రూ.20,266 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది వార్షిక లక్ష్యంలో 37.5 శాతం. మరోవైపు రాష్ట్రంలో పన్నేతర ఆదాయాలు తీవ్రమైన తగ్గుదలను సూచిస్తున్నాయి. రూ.2,26,720 కోట్ల బడ్జెట్‌లో కేవలం 3.37 శాతం మాత్రమే ఆదాయాన్ని సాధించారు. ఒక కొత్త రోడ్డు వేయకుండా, ఒక కొత్త ప్రాజెక్ట్ ప్రారంభించకుండా, విద్యార్థులకు మంచి భోజనం ఇవ్వకుండానే ఈ ప్రభుత్వం ఏకంగా రూ.20,266 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఖర్చు చేసిన డబ్బు ఎక్కడికి పోతోంది? ఆర్థిక వ్యవస్థ ఈ విధంగా కుప్పకూలిపోవడానికి కారణం ఏంటి? తెలంగాణ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని, గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ పరిస్థితిని ఎలా వివరించగలరు?. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు దీనికి వారి వద్ద ఉన్న పరిష్కారం ఏంటో స్పష్టంగా చెప్పగలరా?' అని కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై కేటీఆర్ పలుమార్లు విమర్శలు గుప్పించారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోసేందుకు పదే పదే ఢిల్లీకి వెళ్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టులు చేపట్టకుండా, రైతులు, మహిళలకు హామీలు అమలు చేయకుండా పైసలు ఎక్కడికి పోతున్నాయి అని కేటీఆర్ ప్రశ్నించారు.

## దేశం ప్రధానిని మర్యాదపూర్వకంగా

# కలిసిన ఏపీ కూటమి ఎంపీల బృందం





**చిత్తూరు (ఢిల్లీ), చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 11:** దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర విమానయాన శాఖామంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ఎంపీల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. రాష్ట్రానికి అత్య ధిక నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడు తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా సహచర ఎంపీల తో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ప్రధాని నరేంద్ర మోడీని ఘనంగా సత్కరించి, తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఆపరేషన్ సిందూర్ ఘన విజయంపై ప్రధాని మోడీకి అభినందనలు తెలియజేశారు. అలాగే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేస్తున్న నరేంద్ర మోడీ వెంటే తాము నడుస్తామని.., ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ...దేశ సేవకు అంకితమవుతామని నినదించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

### ప్రతి అర్జీకు నాణ్యతగా గడువులోపు పరిష్కారం చూపాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు11:**
శ్రీకాళహస్తిజిల్లా పరిషత్ అతిథి భవన మునందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఆర్జిదారుల నుండి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి,శ్రీ కాళహస్తి రెవెన్యూడివిజనల్ అధికారి ఏం. బానుప్రకాష్ రెడ్డిలతో కలసి ఫిర్యాదులను జిల్లాకలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్వీకరించారు. సోమ వారం ఉదయం శ్రీకాళహస్తిజిల్లా పరిషత్ అతిథి భవనము నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్‌లో పాల్గొని శ్రీకాళహస్తి డివిజన్‌లోని మారు మూల ప్రాంతాలనుండి వచ్చిన అర్జీదారుల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. వారియొక్క సమస్యలను సావధానంగావింటూ అర్జీలను స్వీకరించారు. శ్రీకాళహస్తి డివిజన్లోని తహసిల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారులు ప్రజా సమస్యల పరిస్కార వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలపరుస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక శ్రీకాళ హస్తి పట్టణంలో స్థానిక శాసనసభ్యులు వారు కోరిన మేరకు ఏర్పాటు చేయడం జరిగిందని. అలాగే ప్రజల వద్దకె జిల్లా, డివిజన్, మండలస్థాయి ప్రభుత్వయం త్రాంగం రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు. దీని వల్ల మీరు జిల్లాకేంద్రానికి రావలసిన అవసరం లేదన్నారు. మీరు పిజిఆర్ఎస్ నందు ఇచ్చిన ప్రతి అర్జీకి తగిన న్యాయంజరుగు తుందని తెలిపారు. మరొకసారి సెప్టెంబర్ మాసంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక ను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ప్రజల దగ్గర నుండి అర్జీలను స్వీకరించి అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరి ష్కరించాలని జిల్లాకలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిపట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరుని కోరగా వారు తక్షణమే స్పందిస్తూ ఈ రోజు మన నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసిఅర్జీలను స్వీకరిస్తూ ప్రజల సమస్య లను వింటూ అప్పటికప్పుడే పరిష్కారం చూపుతూ, పరిష్కారం కానీ వాటిని నిర్దేశించిన గడువు లోపల పరిష్కారం చూపేలా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల వద్దనుండి స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్లైన్లో నమో చేసిన వాటిపై తానే ప్రత్యే కంగా పరిశీలించి ప్రతి నెల ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి న అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి,వాటిని ఆన్లైన్ నమోదు చేసి అర్జీదా రులకు రసీదులు అందించారు. ప్రజాసమ స్యలపరిష్కారవేదికలో సుమారుగా1500 అర్జీలు వచ్చాయని అందులో అత్యధిక ముగా 80% వరకు భూసమస్యలు, రెవె న్యూసమస్యలకు సంబంధించినవి అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని సమస్యలను త్వరితగ తిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి స్పెషల్ డ్రైవ్ ప్రజాసమస్యల పరిష్కార వేదికలను ఏర్పాటు చేసినప్పుడు స్థానిక నియోజకవర్గ ప్రజలు, స్థానికులు అందరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి, కె.ఎస్.మూర్తి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ భరత్ రెడ్డి, శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్, రేణిగుంట, శ్రీకాళహస్తి, ఏర్పేడు, తోట్టంబేడు తహసీల్దార్లు, ఏం.పి.డి.ఓ.లు,శ్రీకాళహస్తి డి.ఎల్.డి.ఓ, శ్రీకాళహస్తి డివిజన్ రెవెన్యూఅధికారులు, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులు, ఇరిగేషన్, హౌసింగ్, పశుసంవర్ధక శాఖ, కార్మిక శాఖ, ఐ.సి.డి.ఎస్,ఆర్ డబ్ల్యు ఎస్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు

భారతదేశపు అగ్రగామి కార్ల తయారీదారు మారుతి సుజుకి భద్రత విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా, కంపెనీ నెక్సా మరియు అరీనా సెగ్మెంట్లకు సంబంధించి అధునాతన భద్రతా ఫీచర్లను తీసుకొచ్చింది. ముఖ్యంగా, వారి తాజా డిజైర్ మోడల్ దీచీజూగా నుంచి 5-స్టార్ రేటింగ్‌ను సొంతం చేసుకోవడం గర్వకారణం. ఇది భారతదేశంలో అతి మొదటి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందిన సెడాన్‌గా నిలిచింది. నెక్సా రిటైల్ చానెల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మారుతి రెండు సేఫ్టీ ఇనిషియేటివ్‌లను లాంచ్ చేసింది ూ 'నెక్సా సేఫ్టీ షీల్డ్' మరియు 'అరీనా సేఫ్టీ షీల్డ్'. ఈ సందర్భంగా మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, 'వాహన భద్రతకు కంపెనీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త నిబంధనలు రావడానికి ముందే మేము చర్యలు చేపట్టాం,' అని తెలిపారు. ఇప్పటికే 14 మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్‌గా అందిస్తోంది మారుతి. దీనితో పాటు ఈఎస్‌పీ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్), హిల్ హోల్డ్ అసిస్ట్, ఏబీఎస్ విత్ ఈబీడీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు వంటి కీలక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. %×గూఖీ×ఠ% చైల్డ్ సీటింగ్ యాంకరేజ్‌లు కూడా అన్ని కార్లలో ఉండటం విశేషం.ఇన్విక్టో, గ్రాండ్ విటారా వంటి ప్రీమియం వేరియంట్లలో మరింతగా సేఫ్టీ అప్గ్రేడ్ చేశారు. ఇందులో లెవెల్-2 ూణూగా, 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. ఇవి డ్రైవింగ్‌ను స్మార్ట్‌గా, సురక్షితంగా మార్చేలా పనిచేస్తాయి. అత్యధికంగా ఎదురుచూసిన డిజైర్ 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఇది మారుతి భద్రతా ప్రమాణాల పట్ల చూపుతున్న నిబద్ధతను నిరూపిస్తుంది. బాలెనో మోడల్ కూడా 4-స్టార్ రేటింగ్ సాధించడం గమనార్హం. ఈ విజయాల వెనుక కంపెనీ కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి.రోహ్‌తక్‌లోని మారుతి యొక్క =డణ సెంటర్‌లో ప్రతి మోడల్‌ను 50కిపైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నారు. ఇందుకు కంపెనీ రూ. 3,800 కోట్లు వెచ్చించింది. హ్యాచ్‌బ్యాక్‌లు నుండి ఎస్‌యూవీల వరకు అన్ని వాహనాలను తగిన భద్రతా ప్రమాణాలతో మార్కెట్లోకి తీసుకురావడమే మారుతి లక్ష్యం.మారుతి సుజుకి తీసుకుంటున్న ఈ చర్యలు వినియోగదారుల భద్రతకు పెద్ద బూస్ట్. ప్రతి ప్రయాణం సురక్షితంగా సాగాలన్న ధ్యేయంతోనే మారుతి ముందడుగు వేస్తోంది. వారి మాటలకంటే, తీసుకుంటున్న చర్యలే దీనికి నిదర్శనం.



## 12న తిరుపతిలో జరిగే సారథ్యం ర్యాలీ సభను విజయవంతం చేద్దాం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 11:**
శ్రీకాళహస్తి భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం పర్యటనలో భాగంగా మంగళవారం 12వ తేదీ మంగళవారం తిరుపతిలో జరగబోవు సారథ్యం ర్యాలీ, సభను విజయవంతం చేద్దాం కార్యచరణ వివరాలను తెలియజేయుటకు తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా ఇన్చార్జి పార్థసారథి, కన్వీనర్ అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి వరప్రసాద్ , నాయకులు, పదాధికారులతో కలిసి పాల్గొనడం జరిగినది.

## మాజీ ఎమ్మెల్యే మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉన్నం వాసుదేవ నాయుడు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 11:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో సోమవారం సాయంత్రం 6 గంటలకు మృతి చెందడం అత్యంత బాధాకరమని. ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచు రెడ్డి అని. అటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం అత్యంత బాధాకరమని వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఆయన మృతి పట్ల తీవ్ర మనోవేదనకు గురయ్యారు.శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి కి ఆయన ఎంతో కృషి చేశారనీ. నియోజకవర్గంలోనీ ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

# 'అతడొక టాలెంటెడ్ ప్లేయర్.. చేజేతులా కెరీర్ నాశనం చేసుకున్నాడు'

'అతడి బ్యాటింగ్‌ను చూస్తుంటే సచిన్, సెహ్వాగ్‌లు గుర్తొస్తున్నారు. అతడు తన టెక్నిక్‌తో బ్రియాన్ లారాను తలపించాడు' పృథ్వీ షా తన అరంగేట్ర టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత అప్పటి భారత ప్రధాన కోచ్ రవిశాస్త్రి నోటి నుంచి వచ్చిన మాటలవి. కానీ రవిశాస్త్రి నమ్మకాన్ని పృథ్వీ షా ఏ మాత్రం నిలబెట్టుకులేకపోయాడు. తన కెరీర్‌ను అద్భుతంగా ఆరంభించిన ఈ ముంబై క్రికెటర్.. క్రమంగా ఫిట్‌నెస్, ఫామ్ లేమితో భారత జట్టుకు దూరమయ్యాడు. తన ఏడేళ్ల కెరీర్‌లో భారత్ తరపున అన్ని ఫార్మాట్లలో కలిపి 12 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అంతర్జాతీయ క్రికెట్ విషయాన్ని పక్కన పెడితే ప్రొఫెషనల్ క్రికెట్‌కే అతడు 8 నెలలగా దూరంగా ఉన్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లో పృథ్వీషా సారథ్యంలో ఆడిన శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్‌లు సూపర్ స్టార్లగా ఎదిగితే.. ఈ ముంబైకర్ మాత్రం అధ:పాతాళానికి దిగజారిపోయాడు. రాబోయే రంజీ సీజన్‌కు ముందు ముంబై క్రికెట్ ఆసోషియేషన్‌తో తెగదింపులు



చేసుకున్న పృథ్వీ షా తన మకాంను మహారాష్ట్రకు మార్చాడు. ఇక తాజాగా పృథ్వీ షా కెరీర్ పతనంపై రోహిత్ శర్మ చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పృథ్వీ షా కెరీర్ ఇలా అవ్వడం తనకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు. "పృథ్వీ షా తన 10 సంవత్సరాల వయస్సు నుంచి నాకు తెలుసు. అతడు చాలా ప్రతిభావంతుడైన ఆటగాడు. అయితే కెరీర్‌ను విజయవంతంగా మలుచుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది. పృథ్వీ విషయంలో ఏమి జరిగిందో నాకు అయితే స్పష్టంగా తెలియదు. కానీ ఇప్పటికీ అతడు టాలెంటెడ్ క్రికెటరే. . దురదృష్టవశాత్తు తప్పుడు మార్గంలో వెళ్లి తన క్రికెట్ కెరీర్‌ను నాశనం చేసుకున్నాడు. పృథ్వీ షా లాంటి బ్యాటర్లు భారత క్రికెట్‌లో ఇప్పుడూ చాలా మంది ఉన్నారు. వైభవ్ సూర్యవంశీ,ఆయుష్ మాత్రే యువ సంచలనాలు ఈ కోవకు చెందిన వారే. వీరు కచ్చితంగా ఫ్యూచర్ స్టార్లగా ఎదుగుతారు. భారత క్రికెట్ ప్రస్తుతం టాప్‌లో ఉందని" గౌరవ్ మంగళాని పాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లాడ్ పేర్కొన్నాడు.

## ఫిట్‌నెస్‌పై పాండ్యా ఫోకస్.. ఆసియా కప్ స్క్వాడ్‌లో ఉంటాడా!

టీ20 వరల్డ్ కప్ హీరో హార్దిక్ పాండ్యా పునరాగమనానికి సిద్ధమవుతున్నాడు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఆసియా కప్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకునేందుకు ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాడు. యూఏఈ వేదికగా జరుగబోయే ఈ టోర్నీకి సమయం దగ్గరపడుతుండడంతో ఫిట్‌నెస్ టెస్టులో పాస్ అయ్యేందుకు చెమటోడ్చుతున్నాడు పాండ్యా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పాండ్యా తన ఫిట్‌నెస్‌కు మెరుగులు దిద్దుకోనున్నాడు. ఆగస్టు 11, ఆగస్టు 12.. రెండు రోజులు ఎన్‌సీఏలోని బృందం ఈ పేస్ ఆల్‌రౌండర్ పరీక్షలు నిర్వహించింది. అన్ని టెస్టుల్లోనూ సత్తా చాటితే ఆసియా కప్ ఎంపికకు పాండ్యా అందుబాటులో ఉండే అవకాశముంది. టైమ్స్ ఆఫ్ ఇ ఇండియా కథనం ప్రకారం.. జూలై మధ్య నుంచే పాండ్యా ముంబైలో తన వర్కవుట్ రొటీన్‌ను షురూ చేశాడు. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ పోస్ట్ ద్వారా అభిమానులకు హింట్ ఇచ్చాడీ స్టార్ ప్లేయర్. ఎన్‌సీఏలో చిన్న ట్రిప్ ఉంది అని ఆదివారం ఒక క్యాప్షన్ పెట్టిన పాండ్యా.. తన పునరాగమనంపై అప్డేట్ ఇచ్చాడు. నిరుడు పొట్టి ప్రపంచ కప్, ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో పాండ్యా కీలక పాత్ర పోషించాడు. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా మొదలవ్వనున్న ఈ టోర్నీకి స్క్వాడ్ ఎంపిక భారత సెలెక్టర్లకు సవాల్‌గా మారింది. ఎందుకుంటే.. జూన్‌లో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్న సూర్యయాదవ్ యాదవ్ కోలుకునే దశలో ఉన్నాడు. ఈ మిస్టర్ 360 సైతం ఫిట్‌నెస్ కోసం ఎన్‌సీఏలో చేరాడు. మ్యాచ్ విన్నర్ అయిన పాండ్యా సైతం ఫిట్‌నెస్ చాటుకోవాల్సి ఉంది. ఇద్దరూ కీలక ఆటగాళ్లు కావడంతో.. త్వరగా ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని యావత్ క్రీడాలోకం కోరుకుంటోంది.



## స్పోర్ట్స్

### చీఫ్ సెలెక్టర్‌గా ఉంటే అంబానీని ఒప్పించేవాడిని.. బుమ్రా ఐదు టెస్టులు ఆడేవాడు..!



భారత జట్టుతో సిరీస్ అంటే చాలు 'అయ్యో జస్ప్రీత్ బుమ్రా' ఉన్నాడని ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతారు. అలాంటిది ఈ యార్కర్ కింగ్ తరచూ గాయాలపాలవ్వడంతో పాటు కొన్ని మ్యాచ్‌లే ఆడుతుండడం టీమిండియాను దెబ్బతీస్తోంది. ఈమధ్యే ముగిసిన అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీలో అదే జరిగింది. ప్రధాన పేసర్ అయిన బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడడంతో శుభ్‌మన్ గిల్ సేన సిరీస్ పంచుకోవాల్సి వచ్చిందని పలువురు మాజీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెటరన్ ప్లేయర్ దిలీప్ వెంగ్‌సర్కార్ సైతం ఇదే మాట అంటున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. దాంతో, బౌలింగ్ భారం సిరాజ్‌తో పాటు ఆకాశ్ దీప్, ప్రసిధ్‌లపై పడింది. ఒకవేళ బుమ్రా అన్ని టెస్టులు ఆడిఉంటే సిరీస్ భారత్ సొంతమయ్యేదని వెంగ్‌సర్కార్ అభిప్రాయపడుతున్నాడు. 'బుమ్రా ఐపీఎల్‌లో ఎవర్‌గ్రీన్ బౌలర్. కానీ, ఐపీఎల్ ప్రదర్శనను ఎవరు గుర్తుపెట్టుకుంటారు. సిరాజ్‌నే చూడండి.. ఓవల్ టెస్టులో అతడి సింహ గర్జనను అభిమానులు కలకాలం యాది చేసుకుంటారు. అలానే.. బ్యాటింగ్‌లో కెప్టెన్ గిల్, రాహుల్, యశస్వీ, పంత్‌ల ఆట ఎప్పటికీ చిరస్మరణీయమే. వాషింగ్టన్ సుందర్ ఆల్‌రౌండర్‌గా గొప్ప ప్రదర్శన కనబరిచాడు. బుల్లెట్ బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాల్సిన బుమ్రా మాత్రం మూడు మ్యాచ్‌లకే పరిమితం అయ్యాడు. అతడు గనకు ఐదుకు ఐదు టెస్టులు ఆడిఉంటే సిరీస్ గిల్ సేన చేతికి చిక్కేది' అని దిగ్గజ ఆటగాడు వెల్లడించాడు. అంతేకాదు తాను సెలెక్టర్ అయి ఉంటే మాత్రం ముంబై ఇండియన్స్ యాజమాన్యాన్ని ఒప్పించి బుమ్రాపై వర్క్ లోడ్ పడకుండా చూసేవాడినని వెంగ్‌సర్కార్ అన్నాడు. 'నేను భారత చీఫ్ సెలెక్టర్ పదవిలో ఉంటే బుమ్రాను కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఆడించేలా అంబానీని ఒప్పించేవాడిని. ఇంగ్లండ్ సిరీస్ ముందు జరిగిన 18వ సీజన్‌లో అతడిని ప్రధాన మ్యాచ్‌లకే పరిమితం చేసేలా చూసేవాడిని. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముంబై ఫ్రాంచైజీ కూడా సంతోషంగా అంగీకరించేది' అని వెంగ్‌సర్కార్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో బుమ్రా.. మూడు టెస్టుల్లో 14 వికెట్లు పడగొట్టాడు. ఓవల్ టెస్టులో సంచలన స్పెల్‌తో జట్టుకు చరిత్రాత్మక విక్టరీ అందించిన సిరాజ్ మొత్తంగా 23 వికెట్లు కూల్చాడు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143